# కూటమి ప్రభుత్వంతోనే.. సుపరిపాలన

**- ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ**

**చాగలమర్రి, జూలై 4,ప్రభాతవార్త**

చంద్రబాబునాయుడు సారధ్యంలోని కూటమిప్రభుత్వంతోనే ప్రజలకు సుపరిపాలన అందుతుందని ఆళ్లగడ్డ ఎంఎల్ఏ, రాష్ట్రపద్దులకమిటీ సభ్యురాలు భూమాఅఖిలప్రియ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నబోధనం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రమణారెడ్డి, ఐటిడిపి తాలుకా అధ్యక్షురాలు సగ్నారెడ్డి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ ఏడాది ఇంటింటికి సుపరిపాలన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం రూ.4వేల పెన్షన్ ఫెంచి రూ.7వేలు అందించిన ఘనత రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. ప్రజలకు అందిస్తున్న పథకాలను చూసి ఓర్వలేక రౌడీలను గుండాలను ఓదార్చుత వైకాపా వారు యాత్రలుచేస్తున్నారని విమర్శించారు. త్వరలోనే వారికి ప్రజలు బుద్ధిచెప్పే రోజులు న్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దారు విజయ కుమార్, ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్, ఎఓ రంగనేతాజీ, ఏఇలు కొండారెడ్డి, రమణయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీల, తెలుగుదేశం పార్టీ రాష్ట్రమైనార్టీ ఉపాధ్యక్షులు ఎంఎస్. అన్సర్‌బాష, కొలిమిహుసేన్‌వలి, స్పోక్‌పర్సన్ సల్లానాగరాజు యాదవ్, వెంకటేశ్వరెడ్డి, సంజీవరెడ్డి, గోపాల్, అనిల్ కుమార్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

**సిసిరోడ్లు ప్రారంభం:** మండలంలోని చిన్నబోధనం గ్రామంలోని ఎస్‌సికాలనీలో రూ. 33లక్షలతో నూతనంగా నిర్మించిన సిసిరోడ్లను ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ ప్రారంభించారు. విద్యుత్ స్థంభాల సమస్యను గ్రామస్తులు ఎంఎల్ఏ దృష్టికి తేగా పరిష్కరించాలని అక్కడే విద్యుత్ ఎఇకి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి పార్టీలో భగ్గుమన్న.. వర్గ విబేదాలు..!?

- ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి ఎలాంటి సమచారం ఇవ్వలేదు
- ఆత్మకూరు పట్టణంలో సుపరిపాలన తొలిఅడుగు ఇంటింటికి ప్రచారం
- ఎంపి బైరెడ్డి శబరిని అడ్డుకున్న బుడ్డా రాజశేఖరరెడ్డి వర్గీయులు
- మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి నివాసంలో బైరెడ్డి శబరి
- ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ రాకతో సర్దుమనిగిన సమస్య
- మా పార్టీలో ఎలాంటి వర్గవిబేదాలు లేవని తెలిపిన ఎంపి





**రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలన తొలిఅడుగు అంటూ.. అసెంబ్లీ స్థానాలలో ఎంఎల్ఏలు జోరుగా ఇంటింటికి తిరుగుతూ ప్రతి రోజు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆదేశాలను పాటించే విదంగా పరిపాలన కొనసాగుతుంది. ఒక్కసారిగా శ్రీశైలం నియోజకవర్గంలో వర్గ విబేదాలు తెలుగు తమ్ముల మధ్య భగ్గుమన్నాయి. స్థానిక ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే సుపరిపాలన తొలిఅడుగు అంటూ ఆత్మకూరు పట్టణంలో ప్రచారం చేయడంతో తెలుగు తమ్ములు ఒక్కసారి అగ్రహం వ్యక్తం చేశారు.**

**ఆత్మకూరు,జూలై04,ప్రభాతవార్త:**

శుక్రవారం పట్టణంలోని మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి నివాసంలో నంద్యాల పార్లమెంట్ ఎంపి బైరెడ్డి శబరి రావడంతో ఇక్కడ వర్గా విబేదాలు మరోసారి భగ్గుమన్నాయి. అసలకు ఎందుకు ఈ వర్గా విబేదాలు వచ్చాయి అనే విషయాలు పూర్తి తెలుసుకుందాం. పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో వికలాంగులకు సైకిల్ పంపిణి కార్యక్రమానికి నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి హాజరుకానున్నారు. ఈ విషయాని గమనించిన మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, స్థానిక ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ఇద్దరు కలసి మరో కొత్త రాజకీయం చేయాలనే ఆలోచన ఉండడంతో పట్టణంలో సుపరిపాలన తొలిఅడుగు అనే కార్యక్రమం ఇంటింటికి తిరిగి బైరెడ్డ శబరి ప్రచారం చేసిన విషయం గమనించిన ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి వర్గీయులు అక్కడికి వెళ్లి మా ఎంఎల్ఏ లేకుండా ఎలా ప్రచారం చేస్తారని ప్రశ్నించారు. వెంటనే బైరెడ్డి శబరి అక్కడి నుంచి వెళ్లిపోయింది. తర్వాత మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి తన నివాసంలోకి ఎందుకు రానివ్వడం జరిగిందని టిడిపి నాయకులు ప్రశ్నించారు. దానికి సరైన సమాదానం చెప్పకపోవడంతో టిడిపి వర్గీయుల మద్య ఒక్కసారిగా విబేదాలు భగ్గుమన్నాయి. మాజీ న్యాయశాఖ మంత్రి ఎన్నికల ముందు నుంచి ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి వ్యతిరేకంగానే తన అనుచర వర్గంతో కక్షసాధింపు రాజకీయాలు కొనసాగిస్తునే ఉన్నారు. ఎన్నికలు ముగిసన తర్వాత మళ్లీ తన నివాసం కోసం రావడం బైరెడ్డి శబరితో రాజకీయాలు చేస్తున్నారనే అనుమానాలు రేకేతించి ప్రశాంతంగా ఉన్న ఆత్మకూరు పట్టణంలో వర్గా విబేదాలతో చిచ్చు రేపారు. ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్, అర్బన్ సిఐ రాము, రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి అక్కడికి చేరుకోని తెలుగు తమ్ములను అక్కడి నుంచి తరమి పంపడంతో పట్టణంలో ప్రశాంతమైన వాతవరణం నెలకొంది.

**తెలుగుదేశం పార్టీలో ఎలాంటి వర్గవిబేదాలు లేవు :** ఎంపి బైరెడ్డి శబరి తెలుగుదేశం పార్టీలో అందరం కలసికట్టుగా ఉన్నామని ఎలాంటి వర్గ విబేదాలు లేకుండా ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాలను పాటిస్తూ సుపరిపాలన తొలిఅడుగు అనే కార్యక్రమం స్వాగతించే విదంగా పరిపాలన కొనసాగి స్తామని నంద్యాల పార్లమెంట్ ఎంపి బైరెడ్డి శబరి శుక్రవారం ఆత్మకూరు పట్టణంలో మీడియా సమక్షంలో తెలిపారు. ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధితోనే రాజకీయాలు కొనసాగిస్తాం తప్పా ఒకే పార్టీలో ఉండి వర్గ విబేదాలు చేయాల్సినంత అవసరం లేదని మీడియా ముందు స్పష్టం చేశారు.

# నిరుపేదల ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటిన్..!

**: అన్నా కాంటిన్‌లో మెరుగైన నిర్వహణ ఉండాలి : కలెక్టరు**

**నంద్యాల, జూలై 4,ప్రభాతవార్తప్రతినిధి**

తక్కువ ధరతో నిరుపేదల ఆకలితీర్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం అన్నా క్యాంటిన్లను ప్రతిష్టాత్మకంగా ప్రారంబించి నిర్వహిస్తోందని జిల్లా కలెక్టరు రాజకుమారి అన్నారు. శుక్రవారము నంద్యాల జిల్లా ఆసుపత్రి వద్ద ఉన్న అన్నాక్యాంటిన్ ను కలెక్టరు సందర్శించి తనికీ చేశారు. ఈసందర్భముగా ఉదయం అల్పాహారము,మద్యహ్నము,రాత్రి భోజనము ఏ సమయానికి వస్తుందని ఎంతమందికి వస్తుందని పారిశుద్య సిబ్బంది ఎంతమంది ఉన్నారని వివరాలను అరా తీశారు అహారము పరిపడా వస్తోందా ఏమైనా తక్కువ వస్తుందా అన్న వివరాలను కూడా తెలుసుకున్నారు. అలాగే అక్క డబోజనం చేస్తున్న వారితో ఏ పని మీద వచ్చారుఅహారము రుచికరముగా ఉందా బాగుందా లేదా ఆహారము సరిపోతుందా అని ముఖాముఖి మాట్లాడారు.అనంతరము నిర్ణీత రుసుం రూ 5లు చెల్లించి కలెక్టరు కూడా స్వయంగా బోజనాన్ని ఆరగించి ఆహారం నాణ్యతను పరిశీలించి సంతృప్తిని వ్యక్త పరచారు. అన్నా క్యాంటిన్ చుట్టూ పరిసరాలను పరిశీలించి మరింత మెరుగైన పరిశుభ్రతను నిర్వహణ చేయాలన్నారు. అనంతరము అక్కడికి క్యూఅర్‌కోడ్ స్కాన్ చేసి తన అబిప్రాయాన్ని కూడా కలెక్టరు నమోదు చేశారు. నిరుపేదలు బయటి ప్రాంతాలనుంచి వచ్చిన వారు అన్న క్యాంటిన్లను సద్వినియోగము చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కమీషనరు శేషన్న అన్నా క్యాంటిన్ సిబ్బంది పాల్గొన్నారు.



# స్కూల్ బస్సు టైర్‌కిందపడి చిన్నారి బాలిక మృతి

**- వెల్పర్ లేకపోవడం వల్ల ప్రమాదం**

**ఆళ్లగడ్డ, జూలై 4, ప్రభాతవార్తః**

ఆళ్లగడ్డ పట్టణంలోని ఎంవి నగర్ సాయిగుడి వద్ద స్కూల్ బస్సు టైర్ కిందపడి అదేస్కూల్‌లో యూకేజి చదువుతున్న ఆరెళ్ల చిన్నారి బాలిక మృతి చెందింది. స్థానిక ఎంవి నగర్‌లో నివాసం ఉంటున్న పంచాల శ్రీధర్, వనజల కుమార్తె, ఆరెళ్ళ హరిప్రియను పట్టణంలోని కీర్తన సూ ్కల్‌లో యూకేజి చేర్పించారు. శుక్రవారం స్కూల్ బస్సులో మొదటిరోజు స్కూల్‌కు పంపిచారు. సాయంత్రం బస్సు దిగి ఇంటికి వస్తున్న హరిప్రియ అదే బస్సు కింద పడి చనిపోయింది. డ్రైవర్ పరార్ అయ్యాడు, ఈప్రమాదం బస్సుకు వెల్పర్ లేకపోవడం వల్ల జరిగిందిన స్థానికులు వెల్లడించారు. పంచాల శ్రీదర్, వనజలకు ఒక కుమార్తె. ఒకకుమారుడు అయితే స్కూల్ వెళ్లి తిరిగి ఐదు నిమిషాల్లో తల్లి ఒడికి చేరాల్సిన చిన్నారి మరణించడంతో తల్లి రోధన వర్ణణాతీతం అయింది. ఘటన చూసిన స్థానికులు, చూపరులు బాధతప్త హృదయాలతో నిట్టూర్చారు. విషయం తెలిసిన వెంటనే సిఐ యుగంధర్, ఎస్ఐలు జయప్ప, నగినా, పోలీస్ సిబ్బంది ఘనట స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను నియంత్రి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.




# హంద్రీ నీవా నీటి మళ్లింపు చేసి.. రైతులను ఆదుకున్నా..!

**- జిల్లా కెడిసిసి చైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి**

**- స్వపరిపాలన తొలి అడుగుకు ... కదిలొచ్చిన జనం**





**కోడుమూరు,జులై 4, ప్రభాతవార్త :**

సాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న సమయంలో తాను యూద్దప్రాతిపదికనగా పందికోన రిజర్వాయర్ నుంచి ప్రత్యేకంగా ఎస్కేప్ చానల్‌ను ఏ ర్పాటు చేసి కోడుమూరు రైతాంగానికి సాగు నీటిని అందించానని కోడుమూరు నియోజకవర్గం టీడీపీ నేత,జిల్లా కెడిసిసి చైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి గుర్తు చేశారు. అలాగే ప్యాలకుర్తి గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు కోడుమూరు హంద్రీ నది నుంచి పైపు లైనుతో అదనపు మంచి నీటి పథకంను ఏర్పాటు చేయించానన్నారు. ఇవే గాక చంద్రాయినితిప్పకు గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి దిగువ కాలువద్వారా నీటి మళ్లించే కార్యక్రమా లను కూడా చేపట్టిన సమయంలో ఇక్కడి పాత్రికేయుల బృందంను వెంట పెట్టుకుపోయిన విషయాన్ని కూడా ఆయన ఇక్కడి ప్రజలతో నెమరేసుకున్నారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ముందుగా ఆయనకు స్థానిక కోట్ల సర్కిల్ దగ్గర టీడీపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఆ తరువాత పట్టణంలోని పెద్దబోయ వీధిలో వెలసిన శ్రీ వాల్మీకి దేవాలయంతో పాటు శ్రీకృష్ణునిదేవాలయంలో విష్ణువర్ధన్‌రెడ్డి ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం ఆయన చేనేత కార్మికుల ఇళ్లను పరిశీలించి వారి గోడును ఆలకించారు. అక్కడి నుంచి గొల్లవీధి,బి.సి కాలనీలల్లో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలల్లోని ప్రజలంతా విష్ణువర్ధన్‌రెడ్డికి అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ఏడాది పాలన తరువాత స్వపరిపాలనతో చేపట్టిన తొలిఅడుగుకు ఇక్కడి నుంచి లభించిన జనాకర్షణకు ఆయన ప్రజలతో మాటా మంతి చేశారు. పేదలకు ప్రతి నెల అందించే ఫించన్ల పెంపు ఏ ప్రభుత్వంతో సాధ్యమైందన్న విషయాన్ని ప్రజలనే అడగడంతో వారంతా పెంపు చంద్రబాబుతోనే జరిగిందని మహిళలంతా విష్ణువర్ధన్‌రెడ్డికి విన్నవించారు. స్వపరి పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన పలు పథకాలను ప్రజలకి వివరించారు. ఈ పథకాల అమలుపై జనం నుంచి వచ్చే స్పందనను గమనించి ప్రజల సంక్షేమాన్ని కోరేది ఒక్క తెలుగుదేశంతోనే సాధ్యమన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలన్నీ పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులేస్తుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో విద్వంస పాలన సాగిందన్నారు. ఆ పాలనల్లో అభివృద్ధి అదోగతి పాలైందన్నారు. కూటమి ప్రభుత్వంతోనే రాష్టం అన్ని రంగాలల్లో పురోభివృద్ధి దిశగా పయనిస్తొందన్నారు. త్వరలో ఉచిత బస్సు,రైతులకు రైతు భరోసా పథకాలన్నీ అమలుకానున్నాయన్నారు. ఈ పర్యటనలో స్థానిక టీడీపీ శ్రేణులు కె.యి మల్లికార్జునగౌడ్, రామక్రిష్ణారెడ్డి, గోపాల్‌నాయుడు, గంగాధర్‌నాయుడు,పులకుర్తి త్రివేది,కె.యి రఘుబాబు, బలరామ్, బడెసాగౌడ్,ఇ.రవీంద్రగౌడ్,డీలర్ క్రిష్ణ, బ్రిటీష్‌రాముడు, బాలక్రిష్ణయ్య, మునుస్వామి,చేనేత కార్మికుడు బయందొడ్డి వీరన్న,కౌలుట్ల,లద్దగిరి పట్టెమధు,గోరంట్ల మధు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో.. ప్రజలకు సేవలు చేద్దాం

**: జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్. బి. నవ్య..**

**కర్నూలు, జూలై 4ప్రభాతవార్త:**

పోరాట యోధులు స్వాతంత్ర సమరయోధుడు మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ప్రజలకు సేవలు చేయాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ బి.నవ్య అల్లూరి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా యువజన సంక్షేమ శాఖ సెట్కూరు మరియు గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకల సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ బి. నవ్య మాట్లాడుతూ... అల్లూరి సీతారామరాజు జన్మదినం సందర్భంగా పోరాట యోధుడు , స్వాతంత్ర సమర యోధుడుకి ఘనంగా నివాళులు అర్పించు కోవడం మన బాధ్యత, ఆయన స్ఫూర్తితో మనం దేశభక్తి ని మరింత పెంచుకోవడం మరియు దేశ ప్రజలకు సేవ చేయడం మన కర్తవ్యం అని అన్నారు. ప్రభుత్వ సేవలో మనం ఉన్నాం కావున ఆ మహానుభావుడి స్ఫూర్తితో మనం ప్రజలకు మరింత గా సేవలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా సీఈవో సెట్కూర్ వేణుగోపాల్ మాట్లాడుతూ... తెలుగువీర లేవరా దీక్షబోని సాగర అంటూ తెలుగుజాతిని చైతన్య పరిచిన అల్లూరి సీతారామరాజు కు ఘనంగా నివాళులు అర్పించుకుంటున్నాను ,ఆయన స్ఫూర్తితో ప్రజలకు సేవలు చేస్తామని, అల్లూరి సీతారామరాజు జీవితంలో జరిగిన సంఘటనలు సబికులకు తెలియజేశారు. ఈ సమావేశానికి డి.అర్.ఓ. వెంకటనారాయణ మ్మ ,సెట్కూర్ సీఈవో డాక్టర్ వేణుగోపాల్, ఇన్చార్జి ట్రైబల్ ఆఫీసర్ ( యస్ డిసి) కొండయ్య, కలెక్టరేట్ ఏవో శివ రాముడు,టూరిజం అధికారి విజయ, సివిల్ సప్లై డైరెక్టర్ మహేష్ నాయుడు, తాహసిల్దార్ రమేష్, కలెక్టరేట్ సూపరిడెంట్లు గోవింద్ సింగ్, వెంకటేశ్వర్లు,శ్రీనాథ్,ఇంద్రాణి, ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు ఎరుకల రాజు, కుశలన్న, హరి ,ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రామరాజు, చంద్రప్ప, వెంకటేష్, లంబాడ సంఘం నాయకులు యోగేష్ నాయక్, శంకర్ నాయక్, కైలాష్ నాయక్ లు మరియు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయి..: మంత్రి టి.జి భరత్

**: ఏడాది పాలనలో చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించిన మంత్రి టి.జి భరత్**

**కర్నూల్ హాస్పిటల్ జూన్4 ప్రభాతవార్త :**

ఈరోజు సాయంకాలం తమ ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 45వ వార్డు అశోక్ నగర్ లో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. మహిళలు, వృద్ధులు, విద్యార్థులతో మాట్లాడి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఏ ఏ పథకాలు అందుతున్నాయో వివరాలు అడిగారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కింది స్థాయి నుండి పై స్థాయి నాయకుల వరకు అందరం ఇంటింటికి తిరిగి ఏడాది పాలనను ప్రజలకు వివరిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం చేసిన మంచి పనులు వివరించి ప్రజలు ఏమైనా సమస్యలు చెబితే తెలుసుకొని పరిష్కరించే దిశలో ముందుకు వెళ్తున్నాం అన్నారు. మాటిచ్చిన విధంగా అన్ని హామీలు నెరవేరుస్తున్నట్లు చెప్పారు. త్వరలో మరిన్ని పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. కర్నూలు నగరంలో రోడ్డు వెడల్పు పనులు చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు ప్రధానంగా మెడికల్ కాలేజీ ఎదురుగా రోడ్డు చిన్నగా ఉన్న నేపథ్యంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఈ విషయంలో ఇప్పటికే సంబంధిత దుకాణాల యజమానులతో మాట్లాడినట్లు చెప్పారు. నెలకు రూ.300ల అద్దె చొప్పున 25 సంవత్సరాల వరకు షాపులు కేటాయించి, ఆ తర్వాత మళ్లీ వారికే కేటాయించేలా రెన్యువల్ చేసే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీటీ నాయుడు, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు ధరూర్ జేమ్స్, ముంతాజ్, సంజీవలక్ష్మి, సీనియర్ నాయకులు ఆకేపోగు ప్రభాకర్, కార్పొరేటర్లు మాణిక్యమ్మ, పరమేష్, మాజీ కార్పొరేటర్ సుంకన్న తదితరులు పాల్గొన్నారు,



# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బీసీ

**కొలిమిగుండ్ల, జూలై 4, ప్రభాతవార్తః**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలో శు క్రవారం సాయంత్రం గ్రామంలో రూ.40 లక్షలతో సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏమి అభివృద్ధి చేయలేదు. మా ప్రభుత్వం ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలుచేస్తాం ఎన్నికల అనంతరం అభివృద్ధి, సంక్షేమంపై దృష్టిపెడతామని తెలిపారు. 2019 ఎన్నికల్లో వైసీపీకి 151 సీట్లు ఇస్తే గత 2024లో కేవలం 11 సీట్లకు పరిమితం చేసి ప్రతిపక్ష హోదా కూడ కల్పించకుండా ప్రజలు వైసీపీకి బుద్ధిచెప్పారని తెలిపారు. టైటిల్ లీడ్ బుక్కు మీద జగన్ ఫోటో వేయడం వల్ల రైతులు తమ భూములు లాక్కుంటారేమనే భయంతో వైసీపీకి ఓటు ద్వారా బుద్ధి చెప్పారు. గత ప్రభుత్వం అమ్మఒడికి కింద కుటుంబంలో ఒక విద్యార్థికే అమ్మఒడి ఇచ్చేవారని ఈ టిడిపి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది ఉన్నా అందరికి వర్తింపచేసిన ఘనత సిఎం చంద్రబాబు నాయుడు, టిడిపి ప్రభుత్వానికి దక్కిందన్నారు. దీపం పథకం కింద మహిళలకు గ్యాస్ అందించాం. ఆగష్టు 15న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ప్రతిపక్ష పార్టీ వారు మంచి సలహాలు ఇవ్వాలి కానీ విమర్శించడం తగదన్నారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా గ్రామ వీధుల్లోపర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకొని అక్కడి కక్కడే అధికారులకు అదేశాలు ఇచ్చారు. ఆర్జీబి బ్యాంకు నుండి మెయిన్‌రోడ్డులో తేరు వరకు రాంకో వారు నిర్మించిన వీధి లైట్లు వెలగలేదని మంత్రి దృష్టికి తెచ్చారు. వెంటనే అధికారులు పిలిచి 10 నిమిషాల్లో లైట్లు వెలగాని అధికారులను అదేశించడంతో అధికారులు వెంటనే స్పందించి 10 నిమిషాల్లో లైట్లు వెలిగించిన ఘనత బీసీ జనార్థన్‌రెడ్డికి దక్కిందన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి, నంద్యాల రామేశ్వర్‌రెడ్డి, జయలక్ష్మిరెడ్డి, కొలిమిగుండ్ల టిడిపి నాయకులు అన్ని గ్రామాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఏడాది పాలనపై ఉత్సాహంగా.. జనంలోకి.. ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**జూపాడుబంగ్లా, జూలై 4 ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు పేరుతో తెలుగుదేశం పార్టీ ఒక బ ృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. జూపాడుబంగ్లా మండలంలోని తాటిపాడు, పారుమంచాల గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఉత్సాహంగా జనంలోకి మమైకమైయ్యారు. ఈ సందర్భంగా ఆయన నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటింటి తలుపు తట్టారు. ప్రభుత్వం గత ఏడాది కాలంలో ప్రభుత్వం అమలు చేసిన అభివ ృద్ధి,సంక్షేమ పదజకాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా పాఠశాలలు తెరిచే సమయానికి విద్యార్థుల తల్లులకు అండగా నిలిచే తల్లికి వందనం పదజకం కింద ఏటా రూ 15 వేలు ఆర్థికసాయం, లబ్దిదారులకు సకాలంలో పింఛన్లు పంఫిణీ, అర్హులైన మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలెండర్ల పంఫిణీ వంటి పదజకాల గురించి ప్రజలకు తెలియజేసారు. కరపత్రాలను పంఫిణీ చేస్తూ ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించారు. అన్నదాత సుఖీభవను త ్వరలో ఇవ్వబోతున్నారన్నారు. ఆగస్టు నెల నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గోపిక ృష్ణ, డిప్యూటీ తహాశీల్ధార్ నాగన్న, ఏఈలు బషీర్, నాగేంద్రబాబు, ఏఓ క ృష్ణారెడ్డి, యాదవ్ కార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి, డిసిసి చైర్మెన్ కట్టా పరమేశ్వరరెడ్డి, మందడి నారాయణరెడ్డి, రమణారెడ్డి, మాజీ ఎంపిటిఈ అడ్డాకుల ప్రసాద్, రవి యాదవ్, పిక్కిలి శ్రీనివాసులు, రవికాంత్, జంగాల పెద్దన్న, క ృష్ణారెడ్డి, లక్ష్మణ్ గౌడ్, వేణు గోపాల్‌రెడ్డి, టిడిపి కార్యకర్తలు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

వార్త

న్యూస్ కంట్రీబ్యూటర్లు కావలెను

జర్నలిజం పట్ల ఆసక్తి కలిగి ఇంటర్మీడియట్ కనీస విద్యార్హత కలిగిన అభ్యర్థుల నుండి క్రింది ప్రాంతాల్లో న్యూస్ కంట్రీబ్యూటర్లు (విలేకరులు) గా పని చేయుటకు దరఖాస్తులు కోరడమైనది.

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన ప్రాంతాలు

- కల్లూరు
- కలెక్టరేట్
- కర్నూలు రూరల్
- జిల్లా పరిషత్
- సి క్యాంపు
- ఓర్వకల్

ఆసక్తి గలవారు మా కార్యాలయంలో ఈనెల 5 వ తేదీ శనివారం జరిగే ఇంటర్వ్యూకు హాజరు కాగలరు

పూర్తి వివరములకు సంప్రదించాల్సిన నెం : 9848387561

Birla Compound, ICON Shope Complex Shop No : 7,Kurnool - 518002

# పోలీసుల దిగ్బంధంలో హెడ్‌రెగ్యూలేటర్‌కు వెళ్లే దారులు

**: రైతుసంఘాల నాయకులను అడ్డుకున్న పోలీసులు**

**: రైతు సంఘాల నాయకులు,పోలీసుల మధ్య తోపులాట**

**జూపాడుబంగ్లా,, జూలై,4 ప్రభాతవార్త :** రాయలసీమకు జీవనాడి అయిన పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యూలేటర్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తామని రైతుసంఘాల నాయకులు హెచ్చరించడంతో పోలీసులు అప్రమత్తమైయ్యారు. వామపక్ష సంఘాలు, రైతు సంఘాల నాయకులు ఉమ్మడిగా కలిసి శుక్రవారం పోతిపాడుహెడ్ రెగ్యూలేటర్ గేట్టు ఎత్తేందుకు చలో హెడ్‌రెగ్యూలేటర్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ విషయం తెలుసుకున్న సిఐ సుబ్రమణ్యం తమ సిబ్బందితో హెడ్‌రెగ్యూలేటర్‌కు వెళ్లే దారులను దిగ్బందించారు. 80 బన్నూరు సమీపంలోకి రైతుసంఘాల నాయకులు రాగానే వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఎట్టి పరిస్థితిలో హెడ్‌రెగ్యూలేటర్ గేట్లు ఎత్తుతామని భీష్మించుకోవడంతో వారిని పోతిరెడ్డిపాడుకు వెళ్లకుండా 80 బన్నూరు సమీపంలో మూడు దారులు కలిసే ప్రాంతంలో కరెంట్ స్థంభాలకు రోపుకట్టి వారిని అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, రైతు



సంఘాల నాయకుల మధ్య తీవ్రవాగ్వివాదం చోట్టుచేసుకోవడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు తెలెత్తాయి. దీంతో పోలీసులు రైతు సంఘాల నాయకులు రాజశేఖర్, నాగేశ్వరావు, పక్కిర్‌సాహెబ్, కర్ణ, తదితరులను అరెస్టు చేసి జీపులోకి ఎక్కించే క్రమంలో రైతు సంఘాల నాయకులకు పోలీసులకు తోపులాట జరిగింది. వాహనం ముందుకు వెళ్లకుండా వాహనం ముందు వారు బైఠాయించారు. సిఐ సుబ్రమణ్యం సమయసూర్తితో వామపక్షాల నాయకులను పోలీసు స్టేషన్‌కు తరలించారు. అయినప్పటికి పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో నీటిపారుదల శాఖ అధికారులను సంఘటనా స్థలం



వద్దకు పిలిపించారు. ఈ సందర్భంగా ఈఈ నాగేంద్ర కుమార్ సంఘటనా స్థలం నుండే చీఫ్ ఇంజనీర్ ద ృష్టికి సమస్యను తీసుకెళ్లారు. ఈ సందర్భంగా హెడ్‌రెగ్యూలేటర్ గేట్ల నుండి త్వరలో నీటివిడుదల చేస్తామని ఛీఫ్ ఇంజనీరు హామీ ఇచ్చారని ఈఈ వారికి చెప్పడంతో పరిస్థితి సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి రాజశేఖర్,సహాయ కార్యదర్శులు రామచంద్రుడు, వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, వీరన్న, సురేష్, రామక ృష్ణ, రాముడు, వ్య.కా,స జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, కెవిపిఎస్ నాయకులు రంగమ్మ, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుదాకర్, అత్మకూరు, పాములపాడు, కొత్తపల్లి, బేతంచెర్ల, మిడుతూరు, నంద్యాల, పాణ్యం, నందికొట్కూరు మండలాలకు చెందిన రైతుసంఘం నాయకులు పాల్గొన్నారు.

# పోలీసుశాఖ సిబ్బందికి మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభం

**– 20 రోజులపాటు ఆర్బిట్ ల్యాబ్‌లో వైద్య పరీక్షలు**

**ఆదోనిలీగల్, జూలై04, ప్రభాతవార్త;** రాష్ట్ర డీజీపీ, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసుశాఖ సిబ్బందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ మర్రిపాటి హేమలత, ఆర్బిట్ డాక్టర్లు మధుసూదన్ (ఎండీ ప్యాథాజిస్ట్), కె.ఎస్.వినయ్ (రేడియాలజిస్ట్) తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పట్టణంలో ఆర్బిట్ దయాగ్నోస్టిక్ ల్యాబ్‌లో శు క్రవారం ఉదయం ప్రారంభమయ్యాయి.



పోలీసులు, హోంగార్డులు తమ వృత్తిరీత్యా తీవ్ర ఒత్తిళ్లకు గురవుతున్నారని ప్రభుత్వం గుర్తించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలన్న ఉద్దేశ్యంతోనే ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 20 రోజులపాటు




నిర్వహించే ఈ వైద్యపరీక్షల్లో డయాబెటిక్ ప్రొఫైల్, కిడ్నీ, లిపిడ్, లివర్, గుండె సంబంధిత పరీక్షలతో పాటు తదితర పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలో ఎన్ఏబీఎల్ గుర్తింపు పొందిన ల్యాబ్‌లలో నిర్వహిస్తున్నామన్నారు. మన ఆదోని డివిజన్‌లో ఎన్ఏబీఎల్ గుర్తింపు పొందిన ఆర్బిట్ సెంటర్‌లోనే ఈ వైద్య పరీక్షలు నిర్వహించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్బిట్ సెంటర్ మేనేజర్ ్యు.సుధాకర్, ఆర్బిట్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**– పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ అమలు – టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి**

**– రూ.2.87 లక్షలు చెక్కులు పంపిణీ – కృతజ్ఞతలు తెలిపిన బాధితులు**



**మంత్రాలయం, జూలై04, ప్రభాతవార్త;** రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్‌ను అమలు చేస్తున్నట్లు మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, మంచాల సొసైటీ చైర్మన్ రామకృష్ణారెడ్డిలు అన్నారు. శుక్రవారం మాధవరంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఇందులో మంత్రాలయంకు చెందిన ప్రదీప్‌కు రూ.41,250, చెట్నహళ్లి గ్రామానికి చెందిన నరసింములకు రూ.41,556, చిలకలడోణకు చెందిన దాసరి వరలక్ష్మికి రూ.20 వేలు, గుడుపోగుల ప్రకాష్‌కు రూ.75 వేలు, అలాగే కౌతాళంకు చెందిన చాకలి నాగవేణికి రూ.40,503, వినోద్‌కు రూ.32,200, మొత్తం రూ.2,87,409 నిధుల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాకేష్‌రెడ్డి, చావడి వెంకటేష్, సాగునీటి సంఘం అధ్యక్షులు చంద్ర, మంత్రాలయం పట్టణ అధ్యక్షులు వరదరాజు, కమ్మరి నరసింములు, రఘు, మేకల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మంత్రాలయం సర్పంచ్

**– గాయపడిన యువకులకు సపర్యలు – అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలింపు – సర్పంచ్‌పై ప్రజల ప్రశంసలు**

**మంత్రాలయం, జూలై04, ప్రభాతవార్త;** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య తనలో ఉన్న మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డుపై జరిగిన ప్రమాదాన్ని నాకెందుకు అనుకోకుడా ప్రమాదంలో గాయపడిన యువకులకు సపర్యలు చేసి వైద్యం



నిమిత్తం ఆసుపత్రికి తరలించి వారి ప్రాణాలను కాపాడారు. వివరాల మేరకు.... మండలంలోని సూగూరు గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు సొంత పని నిమిత్తం స్కూటర్‌పై బయలుదేరారు. అయితే హాలహర్వి సమీపంలోని టోల్ ప్లాజా వద్ద వెళ్తుండగా ఎమ్మిగనూరు నుంచి హాలహర్వికి స్కూటర్‌పై వస్తూ ఈ స్కూటర్‌ను బలంగా ఢీకొంది. అదే సమయంలో వాహనంలో ఎమ్మిగనూరుకు వెళ్తున్న సర్పంచ్ వెంటనే వాహనం దిగి యువకుల గాయాలను పరిశీలించారు. వారికి తాగునీరు ఇచ్చి సపర్యలు చేశారు. అంబులెన్స్‌కు సమాచారం అందించి, యువకులకు మెరుగైన వైద్యం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ యువకులకు సర్పంచ్ చేసిన సపర్యలకు స్థానిక ప్రజలు సర్పంచ్‌పై ప్రశంసలు కురిపించారు.

# నేడు మండలంలో సుపరి పాలన తొలి అడుగు

**బేతంచెర్ల, జూలై 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మొదటి సంవత ్సరం పూర్తి చేసుకున్న సందర ్భంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి శనివారం డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి హాజరు కానున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. ఉదయం 8 గంటలకు బుగ్గానిపల్లె, 9 గంటలకు బుగ్గానిపల్లె తాండ, 10 గంటలకు సిమెంట్ నగర్ గ్రామాల్లో ఎమ్మెల్యే నాయకులతో కలిసి మొదటి



సంవత ్సరంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, పొందిన లబ్ది వివరాలు ఇంటింటికి వెళ్లి వివరించనున్నట్లు వారు తెలిపారు. అలాగే ప్రజల అవసరాలను నమోదుచేసుకొని వాటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో కార్యకర్తలు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఆరు మేకలు మృతి

**– మూడు మేకలకు గాయాలు – రైతుకు రూ.3 లక్షలు ఆస్తినష్టం**

**మంత్రాలయం, జూలై04, ప్రభాతవార్త;** మంల పరిధిలోని సుంకేశ్వరి గ్రామ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరు మేకలు మృతిచెందగా మూడు మేకలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేకలన్నీ గ్రామ సర్పంచ్‌ముక్కరన్నకు చెందినవి కావడం గమనార్హం. వివరాల మేరకు.... తెలంగాణ రాష్ట్రం మహబూబ్‌నగర్‌కు చెందిన అఫ్తాబ్‌అహ్మద్ అనేవ్యక్తి కారులో ఆదోని వైపు వెళ్తుండగా రోడ్డుపై



వెళ్తున్న మేకలను బలంగా ఢీకొట్టాడు. ఈ సంఘటనలో ఆరు మేకలు అక్కడికక్కడే మృతిచెందాయి.




మూడు మేకలకు తీవ్ర గాయాలయ్యాయి. మేకలను ఢీకొట్టిన డ్రైవర్ అక్కడి నుంచి పారిపోయాడు. సర్పంచ్ ముక్కరన్నకు సమాచారం తెలియడంతో గ్రామానికి చెందిన సుమారు 20 మంది యువకులతో నిందితుడిని పట్టుకోవడానికి గాలించారు. చివరకు పెద్దకడబూరు మండలంలో నిందితుడిని పట్టుకొని మాధవరం పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

**– సుపరిపాలనలో తొలి అడుగు – ఎంపీ బైరెడ్డి శబరి**

**పాములపాడు రూరల్, జూలై 4, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వతో ఏపీ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి అనా ్నరు. శుక్రవారం పాములపాడు మండలంలో ఇస్కాల గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎంపీ బైరెడ్డి శబరి పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించారు.



ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు, చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామిలను నేరవేరుస్తు రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నప్పటికి సంక్షేమం, అభివృద్ధిని ముందుకు నడిపిస్తున్నారని అనుభవం వున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అదికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఇచ్చిన హామిలను నేరవేరుస్తు సుపరి పాలన దిశగా ముందుకు సాగుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా టెలికం సలహా కమిటీ సభ్యులు కురువ రమేష్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాకరవాడ చిన్న వెంకటస్వామి, టిడిపి నాయకులు బాలిశ్వర్‌రెడ్డి, మల్లిఖార్జున యాదవ్, ఈశ్వర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోపణలు నిరూపిస్తే దేనికైనా సిద్ధం

**–మాజీ ఎమ్మెల్యే గంగుల**



**ఆళ్లగడ్డ, జూలై 4, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే తనపై చేసిన ఆరోపణలు నిరూపిస్తే తాను దేనికైనా సిద్దమని మాజీ ఎమె ్మల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం అహోబిలంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండురోజుల క్రితం ఎమ్మెల్యే అఖిల ప్రియనోటికి వచ్చిన మాట్లాడారని విమర్శించారు. అందుకే తాను అహోబిలం రావడం జరిగిందని అహోబిల నరసింహస్వామి మీద ఒట్టెసి అడుతున్నా ఆమెచేసిన వ్యాఖ్యాలు నిరూపించాలని డిమాండ్ చేశారు. నాపై అరోపణలు చేసే ముందు సాక్ష్యాలు ఉంచే చూపించు లేదా లక్ష్మీనరసింహస్వామి ఉగ్ర రూపాన్ని చూడాల్సి ఉంటుందన్నారు. 13 నెలల పాలనకే ఇంత అరాచకాలు చేస్తున్నారు మీకు ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారన్నారు. మీ సొంత బాబాయి నీపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మీరా నాపై అరోపణలుచేసేది. మీరు చేసిన తప్పుడు పనికి, అవినీతికి ఇసుక విషయంలో ఏఈని కలెక్టర్ సస్పెండ్ చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. రూ.20లక్షల గేట్ సవాల్‌కు రూ.25 లక్షలకు తాను రాయబారం పంపాను అన్న మాటలు అవాస్తవాలన్నారు. తమ ప్రభుత్వంలో ఇదే టెండర్ రూ.40 లక్షలు పలుకగా ఇప్పుడు రూ.20.30లక్షలకు ఎలా పోయిందని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఇప్పుడు తాము రూ.45 లక్షలకు ఈ టెండర్‌ను పాడుకొని ప్రభుత్వానికి రూ.25లక్షలు ప్రభుత్వానికి కలి ్పస్తామని మీకు దమ్ముంటే టెండర్‌ను రద్దుచేయించాలని డిమాండ్ చేశారు. టోల్‌గేట్ వద్ద భక్తులను నిలువుదోపిడి చేస్తు వందలాది రూపాయలు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను కమిషన్లు అడిగినట్లు అధారాలు చెప్పిన మనిషి ఉంటే బయటపెట్టండి. చికెన్ వ్యాపారులను మీరు బెదిరించి కమిషన్ల కోసం ఇబ్బందులు పెడుతుంటే జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసింది వాస్తవం కాదా అన్నారు. నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని సమయం కోసం ఎదురుచుస్తున్నారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో గంగుల విజయసింహారెడ్డి, కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి, నాసారి వెంకటేశ్వర్లు, నాసారి లక్ష్మి నరసింహప్రసాద్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# బాబు మోసాలను నిలదీద్దాం..! - ఎమ్మెల్యే విరుపాక్షి

**– ఉచిత హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం**

**– అప్పులు తప్పా సంక్షేమం సున్నా..**

**హాలహర్వి, జూలై04, ప్రభాతవార్త;** ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వాన్ని నిలదీయాలని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని క్షేత్రగుడి వద్ద విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మెనిఫెస్టోను గుర్తుకు తెస్తూ పేరిట రూపొందించిన



క్యూఆర్ కోడ్‌ను ఈ సందర్భంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ అపద్ధాల హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు. సూపర్‌సిక్స్ హామీల పేరుతో ఎన్నికల సమయంలో ఇంటింటికి బాండ్లు పంపిణీ చేశారని, అధికారంలోకి వచ్చాక హామలు అమలు చేయకుండా ప్రజలను మభ్య పెడుతున్నారని విమర్శించారు. టీడీపీ నాయకులు సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటికి మన ప్రభుత్వం పేరిట వస్తున్న టీడీపీ నాయకులను బాండ్లు తీసుకుని నిలదీయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబునాయుడు ఏచసిన మోసాలను ఇంటింటికి వెళ్లి వివరించాలని ఎమ్మెల్యే కార్యకర్తలకు సూచించారు. ఇంటింటికి వెళ్లి సుపరిపాలన గురించి చెప్పే ధైర్యం టీడీపీ నాయకులకు ఉందా అని ప్రశ్నించారు. 19 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు నెలకు



రూ.1500 ఇస్తామన్న హామీ ఏమైందంటూ ఆయన ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడిందన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.3 వేలు ఇస్తామన్న నిరుద్యోగభృతి ఏమయ్యిందని ప్రశ్నించారు. బాబు షూరిటీ మోసం గ్యారంటీ పేరిట ప్రజల్లోకి వెళ్లి చంద్రబాబునాయుడు చేసిన మోసాలను ప్రజలకు వివరించి ప్రజలను చైతన్యపరచాలని ఎమ్మెల్యే కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోనంకి జనార్ధన్‌నాయుడు, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామిరెడ్డి, వైస్ ఎంపీపీ నాగేష్, మాజీ ఎంపీటీసీ తిమ్మయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు తిప్పారెడ్డి, గూళ్యం వీరేశసప్ప, బజారప్ప, యల్లప్ప, బాలరాజు, మల్లికార్జున, సురేంద్ర, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య పరికరాల కొనుగోలుకు పర్చేజ్ కమిటీ ఆమోదం.

**: ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు**

**కర్నూల్ హాస్పిటల్, జూలై 4, ప్రభాతవాం :** ్తకర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పలు వైద్యపరికరాల కొనుగోలుకు పర్చేజ్ కమిటీ ఆమోదించినట్లు తెలిపారుఈ మేరకు శుక్రవారం ఆయన తన ఛాంబర్ లో పలు వైద్యపరికరాల కొనుగోలుకు కమిటీ సమావేశం నిర్వ హించారు. ఇందులో భాగంగా 1.రెండు ఆటో క్లియర్, కొనుగోలు 2.రెండు హీమోడయాలసిస్ మిషన్ల కొనుగోలు 3. ఏఎంసి కొత్త ఆక్సిజన్ ప్యానెల్‌ల మరమ్మత్తు మరియు పునరుద్ధరణలు, మొత్తం లైన్ మార్పుతో. 4. ఎస్ ఎన్ సి యు కోసం ఎయిర్ కంప్రెసర్ కొనుగోలు 1 5.సర్జికల్ పోస్ట్ ఆపరేటివ్ విభాగానికి ఫ్లోర్ బెడ్స్ 4. 6.రేడియాలజీ విభాగానికి డాక్టర్ ప్యానెల్‌లు మరియు 2 కంప్యూటర్ సిస్టమ్‌ల కొనుగోలు చేయడానికి కమిటీ ఆమోదించిందన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఇవి ఎంతగానో తోడ్పడతాయన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, జనరల్ సర్జరీ హెచ్ ఓ డి, డాక్టర్ పి.హరిచరణ్, ఆర్థోపెడిక్ హెచ్ ఓ డి, డాక్టర్ కె. శ్రీనివాసులు, ఎండోక్రైనాలజీ హెచ్ వోడి డాక్టర్ పి.శ్రీనివాసులు, అనస్తీసియా ప్రొఫెసర్, డా.సుధీర్, మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. లక్ష్మిబాయి, డిప్యూటీ సీఎస్ఆర్ ఎంవో, డాక్టర్. పద్మజ, హెచ్ ఏ డాక్టర్ శివ బాల, అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ సునీల్ ప్రశాంత్ ఇంచార్జ్ ఏ ఆర్ ఎం ఓ ఆసుపత్రి ఏడి మల్లేశ్వరమ్మ, ఏవో శ్రీనివాసులు, పాల్గొన్నారు.

# ఆర్టీసీలో నియామకానికి అనుమతులు ఇవ్వాలి

**నందికొట్కూరు, జూలై 4, ప్రభాతవార్త:** ఆర్టీసీలో ఖాళీగా ఉన్న 10 వేల మంది నియామకానికి ప్రభుత్వం వెంటనే అనుమతులు ఇవ్వాలని ఏపీపీటీడీ ఉద్యోగులు డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు



ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఉదయం 11 గంటలకు విరామ సమయంలో గేట్ దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సంధర్భంగా రీజినల్ వర్కింగ్ ప్రసిడెంట్ జి.వెంకటేశ్వర్లు, డిపో ప్రసిడెంట్ ఈ.లక్ష్మణ్‌గౌడ్ మాట్లాడుతు ఆర్టీసీ మేనేజ్‌మెంట్ మరియు ప్రభుత్వం కలిసి మా న్యాయమైన కోరికలను వెంటనే పరిష్కారించాలని కోరారు. గత ఆరు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు వెంటనే ఇవ్వాలని, 1/19 సర్క్యులర్‌ను యధావిధిగా అమలు చేయాలన్నారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కె.వి.గౌడ్, వర్కింగ్ ప్రసిడెంట్ జయన్న, సహాయ కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా వంగవీటి మోహనరంగా 78వ జయంతి ఉత్సవాలు

**అవుకు రూరల్, జూలై 4, ప్రభాతవార్త:** కాపు బలిజ యువసేన నంద్యాల జిల్లా అధ్యక్షులు గుడిపాటి అరవింద్ ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా 78వ జయంతి ఉత్స వాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక అవుకు పట్టణం లోని సంఘం కార్యాలయంలో కాపు బలిజ సంక్షేమ సేన నంద్యాల జిల్లా అధ్యక్షులు దండెల



రమణ, రాయల అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. సంఘ నాయకులు మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెచప్పుడు పేద వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ శ్రీవంగవీటిమోహన్ రంగా అన్నారు. సామాన్య ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచి ప్రాణాలు సైతం పణంగా పెట్టి పోరాడిన ఘన చరిత్ర మోహనరంగాకు దక్కిందని ఆయన పోరాట పటిమను కొనియాడారు. రంగా స్ఫూర్తితో నేటి యువతరం బలిజ కాపుల అభ్యున్నతి, రాజ్యాధికారం కోసం సమసమాజ నిర్మాణం కృషిచేయాలనికోరారు. ఈకార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు గుడిపాటి రామకృష్ణ, ఆకుల వెంకటయ్య, కొండమీది మధుసూధన్ పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి సీతరామరాజు జయంతి వేడుకలు

**గోనెగండ్ల, జూలై4, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్నమరివీడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల యందు శుక్రవారం స్వతంత్రసమరయోధుడు అల్లూరి సీతారామరాజే జయంతి వేడుకలను ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. సీతరామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్ి ్పంచారు.ఆయన దేశం కోసం చేసిన పోరాటంను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు.ఆయన ప్రతి ఒక్కరికి ఆదర్శ ప్రాయుడని కొనియాడారు.ఈ



కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, లక్ష్మయ్య, కృష్ణ, మునెప్ప, మన్సూర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పెద్దపీర్లు దేవుళ్ళకు కేజీ వెండి తొట్లి సమర్పణ

**– వైసిపి తాలుకా యువత వింగ్ అధ్యక్షుడు**

**ఆస్పరి, జూలై 4, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆస్పరిలో పీర్ల చావిడిలో కొతవుదీరిన పెద్దపీర్లు దేవుడు సరిగేస్తిని పురస్కారించుకొని పెద్ద పీర్లు దేవుడికి రూ. 1లక్ష 10వేలతో తయారు చేసిన కేజీ వెండి తొట్లిని వైకాపా లాలూకా యువత వింగ్ అధ్యక్షుడు దబ్బల అశోక్‌కుమార్ ,దబ్బల రాజశేఖర్ శుక్రవారం మసీదు పెద్దలకు అందజేశారు. వారు



మాట్లాడుతు గ్రామాలలో పీర్ల పండుగ వేడుకలను పురస్కారించుకొని పెద్ద దేవుడు సరిగేస్తికి సంధర్భంగా ఎలాంటి గొడవలకు తావు ఇవ్వకుండా చిన్నలు పెద్దలు అన్నదమ్ముల కలిసి మెలిసి సావుసోన్ చిందులు వేయాలన్నారు.పెద్దదేవుడు సరిగత్తితో భక్తులతో పీర్లచావిడి కిటకిటలాడింది. గ్రామంలో ప్రతి ఒక్కరు పీర్ల దేవులకు ప్రత్యేక చదివింపులు చేసి మొక్కబడులు తీర్చుకున్నారు.

# మన్నెం వీరునికి ఘన నివాళి

**బేతంచెర్ల, జూలై 4,ప్రభాతవార్త:** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకు ఏఐఎస్ఎఫ్ నాయకులు శుక్రవారం ఘనంగా నివాళ్లు అర్పించారు. అలాగే పింగళి వెంకయ్య, దొడ్డి కొమురయ్య తాగ్యాలను వారు స్మరించుకున్నారు. ఈసందర ్భంగా అల్లూరి సీతారామ



రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. సిపిఐ కార్యాలయంలో వారు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు త్యాగం యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. యువత సమరయోధులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, కార్యదర్శి ప్రదీప్, ఏఐవైఎఫ్ మధు, సాయి తేజ, వెంకటాచారి, మున్నా తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సైని కలిసిన టిడిపి నాయకులు

**తుగ్గలి,జూలై 4,ప్రభాతవార్త:** నూతనంగా తుగ్గలి ఎస్సైగా బాల నరసింహ్ములు పదవి భాద్యతలు చేట్టారు. శుక్రవారం మర్యాద పూర్వకంగా తెలుగుదేశం పార్టీ నాయకులు చెన్నెంపల్లి నారాయణస్వామి, టిడిపి పార్టీ బూత్ కన్వీనర్ మామిళ్ళకుంట ఎల్లప్పయాదవ్ కలిసి దుశ్శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. టిడిపి నాయకులు సత్యప్రకాష్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహిళా సర్పంచులకు టిఏడిఏలు ఇవ్వరా

**పత్తికొండ, జూలై 4, ప్రభాతవార్త:** మహిళా సర్పంచులకు టి.ఏ.డి.ఏలు ఇవ్వకుండా అసౌకర్యాలతో శిక్షణ అంధించారని సర్పంచులు ఆరోపించారు. పత్తికొండ మండల పరిషత్ భవనంలో మూడు రోజుల పాటు మహిళా సర్పంచులకు తూతూ మంత్రంగా మార్పులు ద్వారా విజేతలు సాధికారతతో



స్వపరిపాలన సాధ్యం అని శిక్షణ ఇచ్చారు. కాని మాకు ఎలాంటి చార్జీలు ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని అన్ని ప్రాంతాలలో ఇస్తున్న పత్తికొండ డివిజన్ మహిళా సర్పంచులకు శిక్షణలో తూతూ మంత్రంగా వ్యవహారించారని వారు తెలిపారు.

# మొహరం ప్రశాంతాంగా జరుపుకోవాలి-సీఐ

**గోనెగండ్ల, జూలై, 4,ప్రభాతవార్త:** మొహరం పండుగను మండలంలోని ప్రజలు కులమాతాలకు అతీతంగా ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ విజయభాస్కర్ కోరారు.వేడుకలను జరుపుకునేందుకు గాను ఆయా గ్రామాల ప్రజలు పోలీసులు దగ్గర అనుమతి తీసుకోవాలన్నారు.చిన్న సరిగెత్తు,పెద్ద సరిగెత్తు సందర్భంగా అలాయి గుంతల దగ్గర చిందులు వేసేటప్పుడు నిప్పులతో వేయరాదని,అలాయి గుంతలలో పచ్చని చెట్లను నరికి కొమ్మలను అందులో వేయరాదని ఆయన సూచించారు.ఆయా గ్రామాల్లో ప్రశాంతంగా పండుగను జరుపుకోవాలని పోలీసులు సూచించారు.ఘర్షణలకు పాల్పడినా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.నిబంధనల ప్రకారం ప్రార్థనలు జరుపుకోవాలని సూచించారు.

# త్రాగునీటి సమస్యకు కారణం మీరేవైస్సార్సీపీ మండల కన్వీనర్ బొమ్మన రవిరెడ్డి

**: దళిత మహిళ సర్పంచ్ పై అసభ్య మాటలు సరికాదు..**

**: నిధులు తెప్పించి అభివృద్ధి పనులు చేయండి..**

**వెల్దుర్తి, జులై 4,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలో త్రాగునీటి సమస్యకు కారణం మీరే అని టీడీపీ నాయకులను ఉద్దేశించి వైస్సార్సీపీ మండల కన్వీనర్ బొమ్మన రవిరెడ్డి ఆరోపించారు.స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన జడ్పీటీసీ దాడిపోగు సుంకన్న, వెల్దుర్తి సర్పంచ్



ముత్యాల శైలజ, యంపిటిసీలు, నాయకులతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రవిరెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజులుగా టీడీపీ నాయకులు వేర్వేరుగా విలేఖరుల సమావేశంలో త్రాగునీటి సమస్య పై అవాకులు, చేవాకులు మాట్లాడారన్నారు. వెల్దుర్తి సర్పంచ్ దళిత మహిళ పై అసభ్య పదజాలం తో మాట్లాడడం సరి కాదన్నారు. వైస్సార్సీపీ ప్రభుత్వంలో వెల్దుర్తి పట్టణానికి 3 చోట్ల నుంచి కోట్ల రూపాయలు నిధులు పత్తికొండ అప్పటి ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి సహకారంతో త్రాగునీటి సమస్య తీర్చామన్నారు.మీ ప్రభుత్వం వచ్చాక సర్పంచ్ కు చెప్పకుండా పంచాయతీ కార్యాలయం లో సిబ్బంది ని తీసుకుంటున్నారన్నారు.ఈఓ ఇంతవరకు సర్పంచ్ తో మాట్లాడకపోవడం ఏమిటన్నారు. ప్రజల ఓట్లతో గెలిచినా మహిళ సర్పంచ్ ను అవమానిస్తున్నారన్నారు. మీ పార్టీ నాయకుల బేధాభిప్రాయం వల్ల మీరు పనులు చేసుకోలేక వైస్సార్సీపీ వారిపై బురద చల్లడం మానుకోవాలన్నారు. నిధులు తెప్పించి అభివృద్ధి పనులు చేయండన్నారు. ఎంపిటీసీ లు, వైస్సార్సీపీ నాయకులు అనిల్ రెడ్డి, దేవరాజు, ఆరిఫ్,పెద్దన్న, రాజు, రహిమాన్,తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ప్రభుత్వంలోనే జన రజంక పాలన..

- రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడి కృషి
- నాయకులు, కార్యకర్తల సమస్యలయను పరిష్కరిస్తాం
- కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, ఆర్టీసీ రీజనల్ చైర్మన్‌పూల నాగరాజు,



**దేవనకొండ, జూలై04, ప్రభాతవార్త;**
టీడీపీ ప్రభుత్వంలోనే జన రంజక పాలన కొనసాగుతుందని సుపరిపాలన తొలి అడుగు ప్రోగ్రాం కో ఆర్డినేటర్లు ఎంపీ బస్తిపాటి నాగరాజు, రాయలసీమ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు, జిల్లా టీడీపీ పార్టీ అధ్యక్షులు తిక్కారెడ్డిలు అన్నారు. ముందుగా వారు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంపై టీడీపీ మండల కన్వీనర్ విజయ్భాస్కర్‌గౌడ్ అధ్యఓతన శుక్రవారం స్థానిక మూగితాత దర్గా కమిటీ కమ్యూనిటీ హాల్లఓ టీడీపీ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో టీడీపీ నాయకులు, కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలన్న ఉద్దేశ్యంతోనే టీడీపీ పార్టీ అధిష్టానం త్రిసభ్య కమిటీ సభ్యులుగా నియమించినట్లు చెప్పారు. టీడీపీ పార్టీ జెండా కిందే అందరం ఉన్నామని, పార్టీ అభివృద్ధికి బలోపేతానికి ఒకే తాటిపై ఉన్నప్పుడే సాధ్యమవుతుందన్నారు. ఎవరూ అధైర్య పడకూడదని, పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికే గుర్తింపు ఉంటుందన్నారు. టీడీపీ పార్టీలో ఎవరూ ఊహించని రీతిలో పదవులు దక్కుతాయని, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ పదవి కప్పట్రాళ్ల బొజ్జమ్మకు వచ్చేంతవుకు ఆమెకే తెలియదని, ఎంపీటీసీ నుంచి కర్నూలు ఎంపీగా టికెట్ ఇచ్చి బస్తిపాటి నాగరాజు గెలుపొందడం జరిగిందని, ఇది ఒక టీడీపీ పార్టీలోనే సాధ్యమవుతుందని కర్నూలు టీడీపీ అధ్యక్షులు తిక్కారెడ్డి తెలిపారు. ఆలూరు నియోజకవర్గంలో రాబోయే స్థానిక సంస్థల, మండల పరిషత్ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించుని నారా చంద్రబాబు నాయుడికి బహుమతిగా ఇవ్వాలన్నారు. సమావేశం అనంతరం సంత మార్కెట్ వీధిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించిన ప్రజా సంక్షేమ పథకాల గురించి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, టీడీపీ పార్టీ నాయకులు ఉచ్చీరప , ఈదులదేవరబండ సుభాన్, కప్పట్రాళ్ల మల్లికార్జున, బడిగింజల రంగన్న, రామా రావు నాయుడు, రాజశేఖర్‌గౌడ్, మల్లికార్జునగౌడ్, ఆకుల వీరేష్, మలకన్న, వెంకటస్వామిగౌడ్, రాజాసాబ్, మాల బండ్లయ్య, వెలమకూరు సర్పంచ్ భాస్కర్, మల్లయ్య, శాంతికుమార్, మల్లెపల్లె రంగడు, రాజగోపాల్‌గౌడ్, చాంద్‌బాషా, రాముడు, వివిధ గ్రామాల టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ్రసిద్దపల్లె గ్రామంలో 3వ రోజు కొనసాగుతున్న సుపరిపాలన తొలిఅడుగు

**ప్రజలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి అందించడమే ఆశయం : ఎంఎల్ఏ బుడ్డా**



**ఆత్మకూరు, జూలై04, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులకు చేరే విదంగా ప్రత్యేక చొరవ తీసుకుంటామని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సిద్దపల్లి గ్రామంలో 3వ రోజు సుపరిపాలన తొలిఅడుగు అనే కార్యక్రమం చేపట్టారు. ముందుగా టిడిపి గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ గంగాధర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, మండల అధ్యక్షుడు రవీంద్ర బాబు, మండల ఉపాధ్యాక్షుడు నబిరసూల్‌తో పాటు గ్రామ ప్రజలు ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిని గజమాల వేసి మహిళలు హారతులతో గ్రామానికి ఆహ్వానం పలికారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు లబ్దిదారులకు కావాల్సిన సంక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నేరవేరుస్తూ సంవత్సర పాలనలోనే రాష్ట్రంలో నెంబర్ 1గా సుపరిపాలన తొలిఅడుగు అంటూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లి నియోజకవర్గాలలో కార్యక్రమం చేపడుతున్నారని తెలియజేశారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను అభివృద్ధి చేయాలనే ఆశయంతో తొలి అడుగు ముందుకు వెసి ఎన్‌డిఏ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలచిందని తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గంలో ప్రజా అభివృద్ది సంక్షేమం కోసం గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు కోట్లాది రూపాయాలు నిధులు ఖర్చు చేసి ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కేసికేనాల్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, టిడిపి క్లస్టర్ ఇంచార్జీ సొంపల్లి వెంకట్రావు, విఆర్ఎస్పీ ప్రాజెక్టు చైర్మన్ పోచా మల్లికార్జునరెడ్డి, పట్టణ అధ్యక్షుడు జెట్టి.వేణుగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాషా, డీలరుల అసోసియేషన్ మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రావు, మైనార్టీ సీనియర్ నాయకుడు పఠాన్ నాగూర్‌ఖాన్, శ్రీశైలం నియోజకవర్గం తెలుగు యువత సీనియర్ నాయకులు స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా, నంద్యాల జిల్లా బిసి సాధికారిక అధికారిక ప్రతినిది దగ్గుపాటి శ్రీనివాసులు, వివిద గ్రామాల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రికార్డు సృష్టించిన.. చంద్రమోహన్ రెడ్డి వృషభాలు

**: ఒకే రోజు 25 ఎకరాల సేద్యం**



**నందికొట్కూరు టౌన్, జూలై 4, ప్రభాతవార్త :**
నందికొట్కూరు పట్టణం కోటా వీధికి చెందిన బంగారు చంద్రమోహన్ రెడ్డి వృషభరాజములు ఒకేరోజు 25 ఎకరాలు సేద్యం చేసి రికార్డు సృష్టించాయి. పట్టణ సమీపం లోని అల్వాల బాలయ్య కు చెందిన 25 ఎకరాల పొలాన్ని చంద్రమోహన్ రెడ్డి కౌలుకు తీసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం తన వృషభరాజములతో వడ్డె శ్రీనివాసులు అనే రైతు చేత శుక్రవారం 25 ఎకరాల పొలం సేద్యం చేసి సాలు తోలి కంది విత్తనం వేశారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ సాధారణంగా వృషభలతో ఒకరోజు మహా అయితే ఎనిమిది నుంచి పది ఎకరాల సేద్యం చేస్తారని, అలాంటిది తన వృషభాలతో శ్రీనివాసులు అనే రైతు ఒకేరోజు 25 ఎకరాలు సేద్యం చేసి రికార్డు సృష్టించారన్నారు. వ్యవసాయం యాంత్రికరణ అవుతున్న నేపథ్యంలో కూడా సాంప్రదాయ పద్ధతిలో ఎద్దులతో ఒకేరోజు 25 ఎకరాలు సేద్యం చేసిన వడ్డే శ్రీనివాసులు, విత్తనం వేసిన గాంతి అయ్యపు రెడ్డి, ముచ్చుమర్రి లక్ష్మన్నలను పలువురు రైతన్నలు అభినందించారు.

## గని చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే



**గడివేముల, జూలై04, ప్రభాతవార్త;**
మండలంలోని గని గ్రామ సమీపంలో ఉన్న చెరువును శుక్రవారం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పరిశీలించారు. గని గ్రామ చెరువుకు తూం సౌకర్యం ఏర్పాటు చేస్తే దాదాపు 800 నుంచి 1000 ఎకరాల దాకా పంటలకు సాగునీరు అందించవచ్చని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డికి మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. చెరువుకు చెందిన పొలాన్ని సోలార్ అదాని కంపెనీ వారు తూము నిర్మించే స్థలాన్ని సోలార్ వారి ఆధీనంలో ఉందన్నారు. రైతులు ఇబ్బదులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఉన్నతాధికారులతో మాట్లాడి గని చెరువుకు తూము నిర్మాణం చేపట్టి రైతులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, హర్షవర్ధన్, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇచ్చిన బ్యాగుల్లో క్వాలిటీ ఏదీ..

**- ప్రశ్నించిన ఎమ్మెల్యే విరుపాక్షి**

**ఆలూరు, జూలై04, ప్రభాతవార్త;**
విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు అందిస్తున్న స్కూల్ బ్యాగుల్లో క్వాలిటీ ఎక్కడుందని, నాసికమైన బ్యాగులను పంపిణీ చేశారని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. శుక్రవారం ఆలూరు పట్టణంలోని బాలుర ఉన్నతపాఠశాల-1ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హంగు ఆర్భాటాలు తప్పా కింది స్థాయిలో మాత్రం శూన్యమని అన్నారు. విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులు తెస్తానని చెప్పి ఏమాత్రం చేయలేదన్నారు. విద్యార్థులకు ఇస్తున్న స్కూల్ బ్యాగుల్లో నాణ్యత లేదన్నారు. స్కూల్ బ్యాగులు కాంట్రాక్ట్‌ను నారా లోకేష్ బినామీ వారికి ఇచ్చి నాసిరకంగా తయారు చేశారన్నారు. అదే జగనన్న ప్రభుత్వంలో స్కూల్ పిల్లలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని, విద్యా వ్యవస్థకు, విద్యార్థుల సంక్షేమానికి కృషి చేశారని గుర్తు చేశారు. ఈయన వెంట వైఎస్సార్సీపీ మండల కన్వీనర్, జెడ్పీటీసీ, ఎంపీపీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మండల నాయకులు, సర్పంచులు తదితరులు ఉన్నారు.



# ప్రతి కుటుంబానికి సంక్షేమ పలాలు అందిస్తున్నాం

**నంద్యాల, జూలై 4, ప్రభాతవార్తప్రతినిధి**
రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ పలాలు తెలుగు దేశం ప్రభుత్వం అందిస్తున్నదని రాష్ట్ర న్యాయ, ముస్లీంసంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. శుక్రవారము నంద్యాల మండలం లోని సుగాలిమెట్టలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమమలు అక్కడి యస్టి నాయకుడు దుమావత్ స్వామినాయక్ నేతృత్వంలోమంత్రి బారీ స్వాగతము పూల వర్షము పలికారు. ఈసందర్భముగా మంత్రి ఇంటింటిక వెల్లి తెలుగు దేశం ప్రభుత్వం ఏడాది కాలంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను కరపత్రాల రూపములో అందించారు. అబివృద్ధి, సంక్షేమం సమపాళ్లల్లో అందిస్తున్న ప్రభుత్వం పట్ల అశీర్వాదము ఇవ్వలంటూ ప్రజలను కోరారు. బంజారా అడవిబిడ్డలు సోదరులు చూపుతున్న అబిమానము అబ్దిదారుల అనందాని చూసి మంత్రి ఫరూక్



సంతోషము వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అద్వర్యంలో మానిఫేస్టో హామీలన్ని ఒక్కొక్కటిని నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయితీలల్లో అబివృద్ధి పనుల కోసం తమ ప్రభుత్వం అదికారములోకి వచ్చిన ఈ సంవత్సర కాలంలో వెయ్యి కోట్ల రూపాయలు నిదులుకేటాయించామనా న్నరు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామాలన్ని తమ ప్రభుత్వం అబివృద్ధి పథంలోకి తీసుకోళ్లతుందని చెప్పారు. రాష్ట్రం లోటుబడ్జెట్ లో ఉన్న అబివృద్ధి సంక్షేమ పథకాలను పమపాళ్లల్లో అమలు చేస్తూ ముందుకుసాగుతున్నామని చెప్పారు. రైతుల వద్దనుండి దాన్యాన్ని కొనుగోలు చేసి సకాలంలో సొమ్ముచెల్లించి రైతుల అవసరాలను తీర్చుతునట్లు గుర్తు చేశారు గత ప్రభుత్వంరైతులకు బకాయి పెట్టి దాన్యం సొమ్ము రూ 1674కోట్లను తమ ప్రభుత్వం చెల్లించిదని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్యేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృత నిశ్చయముతోముందుకు సాగుతున్నారని చెప్పారు. ఈకార్యక్రమంలో మార్కెట్డ్‌డైరెక్టరు తులవిరెడ్డి ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# గతంలో టిడిపి పార్టీ ముందంజలో ఉండేది

**: టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి**

**చిప్పగిరి, జూలై, 04, ప్రభాతవార్త**
ఆలూరు నియోజకవర్గం లో గతంలో తెలుగుదేశం పార్టీ ముందంజలో ఉండేదని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆలూరు నియోజకవర్గం లోని చిప్పగిరి మండల కేంద్రంలో టిడిపి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం, సుపరిపాలన తొలి అడుగు లో భాగంగా మండల కన్వీనర్ లాయర్ షేక్షావల్లి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి తో పాటు, కర్నూల్ పార్లమెంటు సభ్యులు బస్తి పాటి నాగరాజు, ఆలూరు నియోజకవర్గం నూతన పరిశీలకులు, అనంతపురం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పూల నాగరాజు, జిల్లా జడ్పిటిసి జిల్లా సంఘం మాజీ అధ్యక్షుడు ఏలూరు మీనాక్షి నాయుడు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కర్నూల్ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ, క్రీస్తుశేషులు వైకుంఠం శ్రీరాములు హయంలో ఆలూరు




నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉండేదని పేర్కొన్నారు. వైకుంఠం మరణాంతరం పార్టీలో నియోజకవర్గంలో కార్యకర్తలు నాయకులు ఉన్నప్పటికీ క్షీణించి, ఆలూరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగర లేకపోయామన్నారు. తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కష్టపడి వచ్చే ఎన్నికల్లో ఆలూరు నుండి ఎమ్మెల్యేని కచ్చితంగా గెలిపించుకోవాలని గంట పతంగా తెలియజేశారు. అనంతరం పార్లమెంటు సభ్యులు నాగరాజు, పరిశీలకులు పూల నాగరాజు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం లో కార్యకర్తలకు ఏ సమస్య ఉన్న, తమకు తెలియజేస్తే ముందుండి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు ఆలూరు నియోజకవర్గానికి మంత్రి నిమ్మల రామానాయుడు ని, ఎంపీ నాగరాజులు, పరిశీలకులు పూల నాగరాజును, నియమించాలని, ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. టిడిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే మొదటి సారి అత్యాధునిక సాంకేతికతో రహదారి నిర్మాణం

**: డానిష్ తారు రీన్‌ఫోర్సింగ్ ఫైబర్ ద్వారా మెరుగైన రోడ్ల నిర్మాణం: మంత్రి బిసి.జనార్ధన్ రెడ్డి**



**నంద్యాల, జూలై 4, ప్రభాతవార్తప్రతినిధి**
రాష్ట్రంలోనే మొట్టమొదటి సారి అత్యాధునిక డానిష్ ఆస్ఫాల్ట్ ఫైబర్ టెక్నాలజీ సాంకేతికతో ఫైలట్ గా రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు మరియు మోలిక సదుపాయాలు శాఖ మంత్రి బిసి.జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బనగానపల్లె నియోజకవర్గం లోని సంజామల మండలంలో ముదిగేడు - సంజామల మధ్య డానిష్ ఆస్ఫాల్ట్ రీఇన్ఫోర్సింగ్ టెక్నాలజీతో ఫైలెట్ ప్రాజెక్టు కింద నిర్మించ తలపెట్టిన 2 వరుసల రహదారి నిర్మాణ పనులను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రవ్వలకొండ సమీపంలో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో డానిష్ ఆస్ఫాల్ట్ ఫైబర్ టెక్నాలజీ ప్లాంటును మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా డానిష్ ఆస్ఫాల్ట్ ఫైబర్ ను ప్లాంటులో వేసి పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు. రహదారి నిర్మాణంలో తారు, అరమిడ్, పాలియోలెఫిన్ అనే ఫైబర్లు కలిపి బిటమిన్ తయారు చేసే టెక్నాలజీ, దాని నాణ్యతా ప్రమాణాల గురించి డెన్మార్క్ ప్రతినిధులు, ఆర్‌బీ శాఖ ఉన్నతాధికారులను అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఈ సరికొత్త రహదారుల విధానానికి శ్రీకారం చుట్టడానికి నేడు సంజామల మండలం వచ్చిన మంత్రికి స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు... రాష్ట్రంలో తొలిసారి డానిష్ ఆస్ఫాల్ట్ రీ ఇన్ఫోర్సింగ్ టెక్నాలజీ వినియోగిస్తున్న క్రమంలో రోడ్ల నిర్మాణం పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్లు, భవనాల శాఖ మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సారధ్యంలో నూతన సాంకేతిక వైపు అడుగులు వేస్తూ కొత్త సాంకేతికతను అందిపుచ్చుకోవడం మన రాష్ట్రం ముందుంటుందన్నారు. ఇతర దేశాల్లో ఉన్న రహదారులకు ధీటుగా మన రాష్ట్రంలోని రహదారులను తీర్చిదిద్దాలని అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా రాష్ట్రంలో మొట్టమొదటి సారి బనగానపల్లె నియోజకవర్గంలో ముదిగేడు నుండి సంజామల వరకు అత్యాధునిక డానిష్ ఆస్ఫాల్ట్ ఫైబర్ టెక్నాలజీ సహకారంతో జిల్లాలో రహదారుల నిర్మాణాలకు నూతనంగా శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గతంలో భారీ లారీలు కేవలం 10 నుండి 20 టన్నుల లోడ్ ను మాత్రమే తరలించే వారిని, అందుకు తగ్గటుగా రహదారులు నిర్మించడం వల్ల సుమారుగా 5 సం.లు మన్నిక వచ్చేలా రహదారుల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పుడు సిమెంటు, గ్రానైట్ పరిశ్రమలు పెద్ద ఎత్తున ఏర్పాటవ్వడం వల్ల సుమారు 80 టన్నుల వరకు సరుకు రవాణా చేయడం జరుగుతోందన్నారు. అదే విధంగా అంత బరువును తట్టుకోలేకపోవడంతో పాటు రహదారుల నిర్వహణ, నాణ్యత లేక గుంతలు పడటం జరుగుతుందన్నారు. గతంలో గ్యాంగ్ మెన్స్ సహకారంతో రహదారుల మరమ్మత్తులు చేసే వారమని కానీ ప్రస్తుత పరిస్థితుల్లో సాంకేతికతను అనుసరిస్తూ డానిష్ ఆస్ఫాల్ట్ ఫైబర్ టెక్నాలజీ అనుసరించడం జరిగిందన్నారు. ఈ డానిష్ తారు రీన్ఫోర్సింగ్ ఫైబర్ అనేది కొత్త రోడ్లలో లేదా ఇప్పటికే పగిలిన రోడ్ల పునరుద్ధరణలో తారు మిశ్రమాలను బలోపేతం చేయడానికి అరామిడ్, పాలియోలిఫిన్ ఫైబర్‌లతో రూపొందించబడిన అధిక తన్యత బలం కలిగిన సింథటిక్ ఫైబర్ మిశ్రమం కలిగి ఉంటుందన్నారు. ఈ రోడ్ల నిర్మాణం ద్వారా రోడ్ల మన్నిక, నాణ్యత పెరిగి వాటి నిర్వహణ భారం చాలా వరకు తగ్గే అవకాశం ఉంటుందన్నారు. ఆర్ అండ్ బీ ఈఎన్సి రామచంద్ర మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న భవనాలు, రహదారులు మన్నికతో ఉండాలనే సదుద్దేశంతో నూతన సాంకేతికను అమలు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా మంత్రి వారి సొంత నియోజకవర్గం నుండే ఈ డానిష్ ఆస్ఫాల్ట్ ఫైబర్ టెక్నాలజీ అమలు చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం దశ దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వేసిన రహదారులు ఖచ్చితంగా ఐదు సంవత్సరాల పాటు మన్నిక రావాలన్నారు. రహదారిలో జిఎస్బి, వెట్ మిక్స్, బిఎం, బిసి పొరలు వివిధ పొరలు ఉంటాయన్నారు. ఈ డానిష్ ఆస్ఫాల్ట్ ఫైబర్స్ ను బిసి పొరలో చేర్చడం ద్వారా పది సంవత్సరాల వరకు మన్నిక వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ సాంకేతికతను వినియోగించడం ద్వారా రహదారుల్లో గుంతలు పడి ప్యాచ్ వర్క్ చేయాల్సి అవసరం ఉండదన్నారు. డెన్మార్క్ సంస్థ ప్రతినిధి జోస్ సెబాస్టియన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ సాంకేతికతను ట్రయల్ రన్ నిర్వహించడానికి అవకాశం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సాంకేతికత విజయవంతం అవుతుందన్నారు. అంతకుముందు ముదిగేడు నుండి సంజామల వరకు డానిష్ ఆస్ఫాల్ట్ ఫైబర్ టెక్నాలజీతో నిర్మిస్తున్న రహదారి పనులను మంత్రి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కార్యక్రమంలో ఎన్డిబి సిఈ ఎంవిఆర్ వివేకానందరెడ్డి, ఆర్ అండ్ బి ఎస్సీ మహేశ్వర్ రెడ్డి, ఈఈ శ్రీధర్ రెడ్డి, డిఈ సుబ్బారాయుడు, డెన్మార్క్ సంస్థ ప్రతినిధులు మైఖేల్, డేవిడ్, జోస్ సెబాస్టియన్, ఆర్ అండ్ బీ, ఎన్హెచ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెత్తబండి ట్రాక్టర్‌ను గ్రామ.. అవసరాల కోసం వాడుతున్నాం

**- వారానికి మూడు రోజుల చెత్త సేకరణ కొరకు ట్రాక్టర్‌ను ఉపయోగిస్తున్నాం**
**- చెత్త బండి ట్రాక్టర్‌పై టీడీపీ నాయకుల ఆరోపణ అవాస్తవం**
**- వైసీపీ నాయకులు శివరామిరెడ్డి**



**గడివేముల, జూలై04, ప్రభాతవార్త;**
గడివేముల మండలంలోని బూజునూరు గ్రామానికి గ్రామ ప్రజల అవసరాల కోసం జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం అందించిన చెత్త బండి ట్రాక్టర్‌ను తాము తమ యొక్క అవసరాల కోసం వాడడంలేదని బూజునూరు గ్రామ వైసీపీ నాయకులు శివరామిరెడ్డి శుక్రవారం తెలిపారు. గ్రామ ప్రజల అవసరాల కోసం గ్రామంలో మూడు రోజులు చెత్త సేకరణ కోసం అందుబాటులో ఉంచుతున్నామన్నారు. బూజునూరులో గురువారంనాడు జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో బూజునూరు టీడీపీ నాయకుడు మాట్లాడిన మాటలో వాస్తవంలేదని, తాను జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ యాజమాన్యం వారితో మాట్లాడి గ్రామ శ్రేయస్సు, గ్రామ ప్రజల అవసరాల కోసం ట్రాక్టర్‌ని గ్రామానికి మంజూరు చేయించామని, ఎల్లప్పుడూ తాము గ్రామ ప్రజల శ్రేయస్సు, గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతానని, గ్రామ ప్రజల శ్రేయస్సు తమకు ముఖ్యమన్నారు.

## జిల్లా జైలు మరియు మహిళా జైలు తనిఖీ



**కర్నూలు, జూలై04, ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లా న్యాయ సేవాది కార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి పురుషుల కేంద్ర కారాగారము మరియు మహిళ కారాగారామును తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా జడ్జి గారు జైలు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను తనిఖీ చేసి జైలు ఖైదీలకు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్స్ గురించి వివరించారు. ఇందులో ఒక అడ్వకేట్, ఒక ప్యారా లీగల్ వాలంటీర్ ఉంటారని, వారు ఖైదీలకు న్యాయ సహాయాలు అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జైలు లలో ఉన్న ఖైదీలు సత్రువర్తనతో శిక్షను పూర్తి చేయాలని కోరారు. ఖైధి లకు



ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. 70 ఏళ్ళ వయస్సు పై బడిన ఖైధిలకు, అనారోగ్యంతో బాధ పడే వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని త్వరగా బెయిల్ మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఖైధి లకు అందించే ఆహారాన్ని, రేషన్ ను వారి ఆరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఖైధి లను కోర్ట్ వాయిదా లకు కచ్చితంగా హాజరు చెయ్యాలని ఆదేశించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారిని సంప్రదించవచ్చును అన్నారు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, లాయర్ శివరాం మరియు ఖైదీలు పాల్గొన్నారు.

